మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న **నమస్తే హైదరాబాద్** తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :127 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 03-10-2024 పేజీలు :4 వెల : 2రూ

## కాకరేపుతున్న మూసీ సుందరీకరణ..!



**నమస్తే హైదరాబాద్ :** మూసీ సుందరీకరణ తెలంగాణలో రాజకీయ మంటలు రేపుతోంది. సుందరీకరణ చేసి తీరుతామని అధికార పార్టీ కుండబద్ధలు కొట్టి చెప్తుంటే.. పేద, మధ్య తరగతి ప్రజల ఇళ్లు కూల్చి ఎలా ముందుకు వెళ్తారో తాము చూస్తామంటూ విపక్షాలు సవాల్ విసురుతున్నాయి.మూసీ సుందరీకరణ.. తెలంగాణ రాజకీయాల్లో కాక రేపిన అంశం. కాంగ్రెస్ %ఎం% బీఆర్ఎస్‌గా మారిపోయింది ఈ ఇష్యూ. నార్సింగి టు నాగోల్. 55 కిలోమీటర్ల మేర రూపురేఖలు మార్చి కమర్షియల్ హబ్‌గా మార్చుతామని అంటోంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ క్రమంలో ఆక్రమణలను తొలగించేందుకు సిద్ధమైంది. సుందరీకరణ పనుల్లో భాగంగా చాదర్‌ఘాట్ మూసీ పరిధిలో నదీ గర్భంలో ఉన్న ఇండ్లను అధికారులు కూల్చివేస్తున్నారు. ఇక్కడ ఉన్న 140 నిర్వాసిత కుటుంబాలను చంచల్‌గూడ డబుల్ బెడ్ రూమ్ అపార్ట్‌మెంట్లలోకి తరలించారు.. అయితే సర్కారు చర్యలపై ప్రతిపక్షాలు కన్నెర్ర చేస్తున్నాయి. ఇది అభివృద్ధినా? పేదలను రోడ్డు మీద వేయడమా అని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. అది బ్యూటిఫికేషన్ కాదు.. లూటిఫికేషన్ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. గురువారం(అక్టోబర్ 3) నాడు %ాదీ% నగర్‌లో పర్యటిస్తా.. ఎవరో అడ్డుకుంటారో చూస్తా అంటూ సవాల్ విసిరారు. మూసీ ప్రక్షాళన విషయంలో ప్రభుత్వ చర్యలను విపక్షాలు తప్పుబడుతున్నాయి. అది బ్యూటిఫికేషన్ కాదు.. లూటిఫికేషన్ అంటున్నారు బీఆర్ఎస్ వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మూసీ ప్రాజెక్టు రాహుల్ డైరెక్షన్‌లో నడుస్తుందన్నారు. కర్ణాటక సీఎం స్కాంలో ఇరుకున్నారు. అక్కడ డిప్యూటీ సీఎం డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే తెలంగాణ నుంచి బంగారు బాతుగా మూసీ ప్రాజెక్టును ఎంచుకున్నారని %ఖు=% విమర్శించారు. కూల్చివేతల గందరగోళ వాతావరణంతో తెలంగాణలో పండుగ సందడే లేకుండా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రాజెక్ట్‌పై మా విజన్ ఏంటనేది.. రెండు, మూడు రోజుల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామంటున్న కేటీఆర్, ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రభుత్వం దగ్గర డీపీఆర్ కూడా లేదంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కేసీఆర్ గతంలో 3 గంటల ప్రజెంటేషన్ ఇచ్చారు. మూసీపై ప్రభుత్వం 3 నిమిషాల వివరణ ఇవ్వగలదా? అని ప్రశ్నిస్తున్నారు. అయితే మూసీ విషయంలో రాహుల్‌గాంధీని లాగడమెందుకు? ఏమైనా ఉంటే లోకల్‌గా మనం.. మనం చూసుకుందామంటున్నారు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేయని కారణంగానే ప్రభుత్వం కక్ష కట్టిందని ఆరోపిస్తోంది బీఆర్ఎస్. దీనికి కౌంటర్ ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్‌పై ఏ పార్టీకి ప్రేమ ఉందో ప్రజలకు తెలుసన్నారు. కక్ష కట్టింది కాంగ్రెసా? బీఆర్ఎస్సా? అని ప్రశ్నించారు. మరోవైపు, కూల్చివేతలను అడ్డుకుని తీరుతామని అంటున్నారు కమలం పార్టీ నేతలు. లక్షన్నర కోట్లతో సుందరీకరణ అవసరమా? అంత బడ్జెట్ భరించే శక్తి రాష్ట్రానికి ఉందా? కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. అక్బరుద్దీన్‌తో కలిసి లండన్ వెళ్లి లండన్ మాదిరి చేస్తామంటే ఎలా కుదురుతుందని ప్రశ్నిస్తున్నారు. రోడ్లు వేసి, నీళ్లు ఇచ్చి, అనుమతులు ఇచ్చిన ప్రభుత్వమే కూలుస్తా అంటే ఎలా అంటున్నారు కిషన్ రెడ్డి. మూసీకి రిటైనింగ్ వాల్ కడితే సరిపోతుదంటున్న కేంద్ర మంత్రి.. కూల్చివేతలను అడ్డుకొని తీరుతామని అంటున్నారు.

## కొండా సురేఖకు కేటీఆర్ లీగల్ నోటీస్



**నమస్తే హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి కొండా సురేఖ మధ్య చిచ్చు మరింత రాజుకుంటుంది. ఫోన్ ట్యాపింగ్, నాగార్జున కుటుంబ విషయంపై కొండా సురేఖ అసత్య ఆరోపణలు చేశారంటూ కేటీఆర్ మండిపడ్డారు. ఏకంగా లీగల్ నోటీసులు పంపారు. కొండా సురేఖ బహిరంగ క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేశారు.ఫోన్ ట్యాపింగ్ నాగచైతన్య, సమంతలపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. ఆమె వ్యాఖ్యలను అక్కినేని నాగార్జున, అమల, నాగచైతన్య, సమంత సహా పలువురు సినీ ప్రముఖులు తీవ్రంగా ఖండించారు. సురేఖపై చర్యలు తీసుకోవాలంటూ రాహుల్ గాంధీకి అమల ఫిర్యాదు చేశారు. మరోవైపు కేటీఆర్ కూడా కొండా సురేఖ మాటలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో లీగల్ నోటీసును పంపించారు. కేవలం రాజకీయ కక్షతోనే, రాజకీయాల ప్రయోజనం కోసమే తన పేరును వాడుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఒక మహిళ అయి ఉండి ఇంకో మహిళ పేరును, సినిమా పేరును వాడుకొని వారి వ్యక్తిత్త హనానికి పాల్పడటం దురదృష్టకరమన్నారు. అసలు తనకు సంబంధమే లేని అంశాలపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు అసత్యమైవంటూలీగల్ నోటీసులో పేర్కొన్నారు.కేటీఆర్ మంత్రిగా పనిచేస్తున్న కాలంలో ఫోన్ టాపింగ్ చేశారంటూ సురేఖ చేసిన వ్యాఖ్యలతో పాటు, నాగచైతన్య సమంత విడిపోవడానికి ప్రధాన కారణం కేటీఆర్ అంటూ కొన్ని దుర్వేశపూర్వక వ్యాఖ్యలు చేశారు కొండా సురేఖ. దీంతో కేవలం తన గౌరవానికి భంగం కలిగించాలన్న ఉద్దేశ్యంతోనే కొండ సురేఖ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని లీగల్ నోటీసులో కేటీఆర్ పేర్కొన్నారు. ఒక మంత్రిగా కొండా సురేఖ తన మంత్రి హెూదాను దుర్వినియోగం చేశారన్నారు. ఎలాంటి సాక్షాలు లేకుండా కొండా సురేఖ చేసిన అసత్య పూరిత వ్యాఖ్యలు, దురుద్దేశ పూరిత మాటలు మీడియా, సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచురితం అయ్యాయన్నారు.

## మీకు మనసెలా వచ్చింది.. చాలా బాధేస్తోంది..




**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ మంత్రి కొండా సురేఖ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద, మరికొందరు సినీ తారల మీద బుధవారం చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో ఎంత సంచలనం రేపాయో అందరికీ తెలిసిందే. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై అటు బీఆర్ఎస్ నేతలతో పాటుగా అక్కినేని ఫ్యామిలీ సైతం స్పందించింది. అక్కినేని నాగార్జున, నాగ చైతన్యతో పాటుగా సమంత కూడా రియాక్టైంది. మీ రాజకీయాల్లోకి తమను లాగొద్దంటూ సమంత ఎమోషనల్ ట్వీట్ పెట్టింది. నా వ్యక్తిగత జీవితమంటే అంత చిన్నచూపుగా ఉందా అంటూ శామ్ ఎమోషనల్ అయ్యింది. అయితే కొండా సురేఖ వ్యాఖ్యలపై ఏపీ మాజీ మంత్రి, వైసీపీ నేత ఆర్కే రోజా స్పందించారు. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను తప్పుబడుతూ రోజా ట్వీట్ చేశారు.తెలంగాణ మంత్రి కొండా సురేఖ అక్కినేని కుటుంబంపై ప్రత్యేకించి సమంతపై చేసిన జుగుప్సాకర వ్యాఖ్యలను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. కొండా సురేఖపై బీఆర్ఎస్ పార్టీ అనుయాయలు చేసిన పోస్టులను సమాజం వ్యతిరేకించింది. ఆ సందర్భంగా తీవ్ర వేదనకు గురి అయిన కొండా సురేఖ..అంత కన్నా హేయమైన వ్యాఖ్యలను తోటి మహిళపై చేయడానికి ఆ మనస్సు ఎలా అంగీకరించింది. మీకు మీ ప్రత్యర్థులకు ఉన్న రాజకీయ వివాదాల్లోకి సంబంధం లేని మహిళను తీసుకురావడం దుర్మార్గం. ఆ పని మహిళే చేయటం మరింత బాధిస్తోంది. ఇలాంటి వేదనాభరిత పరిస్థితి నుంచి అక్కినేని నాగార్జున కుటుంబం, సమంత మనో ధైర్యంతో అధిగమిస్తుందని ఆశిస్తున్నాను” అంటూ రోజా ట్వీట్ చేశారు.

## మమ్మల్ని లాగవద్దు.

**నమస్తే హైదరాబాద్ :** సోషల్ మీడియా ట్రోల్స్‌పై కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్య రాజుకున్న చిచ్చు ఏమాత్రం సంబంధం లేని వ్యక్తుల జీవితాలను తెరపైకి తీసుకొచ్చింది. పోస్ట్‌పై 2లో

## ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంతో భారత్ అలర్ట్..



**నమస్తే హైదరాబాద్ :** ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌పై ఇరాన్ క్షిపణులతో దాడి చేసింది. నివేదికల ప్రకారం, ఇరాన్ ఇజ్రాయెల్‌పై 200 కంటే ఎక్కువ క్షిపణులను ప్రయోగించింది. ఇరాన్ దాడిపై అమెరికా అంతకుముందే అలర్ట్ చేసింది. ఈ హెచ్చరికను దృష్టిలో ఉంచుకుని, ఇజ్రాయెల్‌లో నివసిస్తున్న తన పౌరులకు భారతదేశం ఒక సలహా జారీ చేసింది. ఈ ముందుజాగ్రత్త సలహాలో అక్కడ నివసిస్తున్న భారతీయులను సురక్షిత ప్రదేశాలలో ఉండాలని భారతదేశం కోరింది.అయితే ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంతో అప్రమత్తమైన భారత్.. ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయులకు ఇండియన్ ఎంబసీ హెచ్చరికలు జారీ చేసింది. ఎవరూ బయటకు రావొద్దని రాయబారి కార్యాలయం సూచించింది టెల్‌అవీవ్‌లో జాగ్రత్తగా ఉండాలని భారతీయులకు అలర్ట్ వార్నింగ్ ఇచ్చింది. ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి అధికారులతో నిరంతరం టచ్‌లో ఉందని, అక్కడి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని భారత్ తెలిపింది. భారతదేశం కూడా హెల్ప్‌లైన్ నంబర్‌ను జారీ చేసింది. ఇజ్రాయెల్‌లో 32 వేల మంది భారతీయులు నివసిస్తున్నారు. ఇరాన్ క్షిపణి దాడికి ముందు పౌరులందరూ బాంబు షెల్టర్లకు వెళ్లినట్లు సమాచారం.ఈ యుద్ధం కారణంగా విమాన రాకపోకలపై కూడా అలర్ట్ అయ్యింది. పశ్చిమాసియా మీదుగా విమానాల రాకపోకలను దేశాలు రద్దు చేసుకుంటున్నాయి. జర్మనీ నుంచి హైదరాబాద్ వస్తున్న విమానం తిరుగుపయనం అయ్యింది. అలాగే జర్మనీ విమానం హైదరాబాద్ వస్తుండగా మధ్యలోనే వెనక్కి వెళ్లిపోయింది.

## ఎంతమంది పిల్లలున్నా పోటీకి అవకాశం



**నమస్తే హైదరాబాద్ :** స్థానిక సంస్థల్లో ఇద్దరు పిల్లల నిబంధన తొలగించాలని ఎప్పటినుంచో వస్తున్న డిమాండ్లకు తెలంగాణ సర్కార్ ఆమోదం తెలిపింది. ఈ క్రమంలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తేసింది. గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ లాంటి స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థికి ముగ్గురు బిడ్డలు ఉంటే అనర్హులు అవుతారనే నిబంధన ఉండగా.. ఆ నిబంధనను తాజాగా రేవంత్ రెడ్డి సర్కార్ తొలగించింది. ఇటీవల సమావేశమైన తెలంగాణ మంత్రివర్గం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలిపారు. దీనికి సంబంధించి వీడియోను రిలీజ్ చేశారు. గతంలో సర్పంచ్ సహా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది ఉన్న అభ్యర్థులు పోటీ చేయడం నిషేధం ఉండేది. అయితే సర్పంచ్‌గా పోటీ చేసే అభ్యర్థుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విజ్ఞప్తులు రావడంతో రేవంత్ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో ముగ్గురు లేదా ఆపై ఎంతమంది పిల్లలు 2లో

# ఎంతమంది పిల్లలున్నా పోటీకి అవకాశం

ఉన్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హులు అవుతారు. 2019లో తీసుకువచ్చిన మున్సిపల్ చట్టం ప్రకారం ఎంతమంది పిల్లలు ఉన్నా ఈసారి పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎలాంటి ఆటంకాలు లేవని ప్రభుత్వం చెబుతోంది. అయితే స్థానిక సంస్థల అభ్యర్థులకు ఏ ఏ సందర్భాల్లో ఇందులో మినహాయింపులతో కూడిన వెసులుబాట్లు లభిస్తాయి అనే విషయంపై రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టమైన వివరణ ఇవ్వాల్సి ఉంది. గతంలో పంచాయతీ ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థికి గరిష్ఠంగా ఇద్దరు పిల్లలు మాత్రమే ఉండాలని.. అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు అనర్హులు అవుతారని తీసుకువచ్చిన చట్టం 1994 మే 30వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. ఆ తేదీకి ముందు ఎంత మంది పిల్లలు ఉన్నా ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హులు అవుతారు. అయితే ఈ చట్టం అమల్లోకి వచ్చిన ఒక సంవత్సరంలోగా అంటే 1995 మే 29వ తేదీ లోగా మూడో బిడ్డ పుట్టినా అనర్హులు కాకుండా మినహాయింపును ఇచ్చారు. 1995 మే 30వ తేదీ తర్వాత పుట్టిన పిల్లలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు.

# మమ్మల్ని లాగవద్దు.

తీవ్రస్థాయిలో వివాదం నడుస్తుంటే.. దాన్ని కంట్రోల్ చేయబోయి మరో టాపిక్‌ను మధ్యలోకి లాగారు. ఇప్పుడది చినికి చినికి గాలివానగా మారింది. ఇది కాస్తా చిత్ర పరిశ్రమకు అంటుకుంది. ఈ నేపథ్యంలో మంత్రి కొండా సురేఖపై రాహుల్ గాంధీకి ఫిర్యాదు చేశారు సినీ నటి అక్కినేని అమల. తన ఫ్యామిలీపై అసత్య ఆరోపణలు చేసిన కొండా సురేఖపై మండిపడ్డారు అక్కినేని అమల. రాజకీయ వివాదాల్లోకి మమ్మల్ని లాగవద్దు.. నా భర్త గురించి నిరాధార ఆరోపణలు చేయడం సిగ్గుచేటు.. అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు అమల. రాజకీయ నాయకులే నేరస్థుల్లా ప్రవర్తిస్తే, ఈ దేశం ఏమైపోతుంది? మంత్రి కొండా సురేఖ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పేలా రాహుల్ గాంధీ చొరవ తీసుకోవాలని అక్కినేని అమల డిమాండ్ చేశారు.

# ఘనంగా కామ్రేడ్ నల్ల నర్సింహులు జయంతి వేడుకలు.



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం ఆధ్వర్యంలో, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,దేశముఖ్ పెత్తందార్ల భూస్వాములను గడగడలాడించిన ఘనుడు జనగామ,ఉమ్మడి నల్గొండ, వరంగల్ జిల్లాల ప్రాంత ప్రజలలో పోరాట స్ఫూర్తిని నింపి నలువైపుల ఉద్యమ వ్యాప్తికి కృషి చేసిన శక్తి,సుదీర్ఘ కాలం జైలు జీవితం గడిపి జీవితం మొత్తం ప్రజల కోసం అంకితం చేసిన నిఖార్సైన కమ్యూనిస్టు కడవెండి ముద్దుబిడ్డ,తెలంగాణ టైగర్ కామ్రేడ్ నల్ల నరసింహులు 98 వ జయంతి సందర్భంగా ఆయన స్థూపానికి టిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పూలమాలవేసి నివాళులర్పించారు..

# మడికొండ పోలీస్ స్టేషన్లో కేసీఆర్, కేటీఆర్ పై ఫిర్యాదు



కాజీపేట్ అక్టోబర్ 2 ( నమస్తే హైదరాబాద్ ): తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పై సోషల్ మీడియాలో భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రోత్సహంతో అసబ్య పోస్టులు పెట్టి అవమానపరచారని తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్%ఆ% జనగామ జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి మరియు వర్ధన్నపేట శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట చంద్రశేఖర్ రావు, భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడింట్ కల్వకుంట్ల తారకరామరావు పై చర్యలు తీసుకోవాలని సెప్టెంబర్ 26న సిద్ధిపేట జిల్లా మిర్ దోడ్డి కేంద్రంలోకల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ సందర్భంగా వేదికపై జిల్లా ఇంఛార్జ్ మంత్రి సురేఖ, బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి, స్థానిక ఎంపీ రాఘునందన్ రావు సమక్షంలో ఓ కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమంలో బీఆర్ఎస్ కు చెందిన సోషల్ మీడియా నుంచి కొందరు దారుణంగా చిత్రీకరించి పోస్టులు పెట్టి మంత్రి ని, మహిళా లోకాన్ని అవపరచారని కాంగ్రెస్ పార్టీ కి చెందిన మంత్రులు, నేతలను టార్గెట్ చేసుకోని ఇలా తప్పుడు పోస్టులు పెడుతున్నారని ఇటువంటి సంఘ వ్యతిరేక చర్యలను ప్రోత్సహిస్తున్న భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామ రావు లే బాధ్యులని వారిపై చట్ట రీత్య చర్యలు తీసుకోవాలని మడికొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# తుంగతుర్తిలో ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 02: భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని అహింసా పద్ధతి లో నడిపి స్వాతంత్ర్య ఫలాలు దేశ ప్రజలకు అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ.. వారియొక్క త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియచేయడం అందరి సామాజిక భాద్యత అని పలువురు నాయకులు అన్నారు . బుధవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా రాజకీయ చైర్మన్ తాటికొండ సీతయ్య ,ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న ,సంఘం నాయకులు మాశెట్టి వెంకన్న,కమటాల సత్యనారాయణ, పోలవరపు సంతోష్ ,తల్లాడ బిక్షం, తల్లాడ కేదారి, తల్లాడ శ్రీను, బండారు నాగన్న బండారు వినయ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ , మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, ప్రవీణ్ రెడ్డి, ముత్యాల వెంకన్న, అనూక్, వీరబోయిన రాములు, అజయ్ కుమార్ ముత్యాల వెంకన్న, బొంకురి నాగయ్య, పులుసు ఉప్పలయ్య,కొల్లూరి మహేందర్, గడ్డం సూరయ్య, భాస్కర్, లింగయ్య,ఉప్పలయ్య,వెంకన్న గుండగాని రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లాల్ సలాం కామ్రేడ్ నల్ల నర్సింహులు

నివాళులర్పించిన సిపిఐ పార్టీ మండల కార్యదర్శి జిడి ఎల్లయ్య



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన కామ్రేడ్ నల్ల నరసింహులు జయంతి సందర్భంగా బుధవారం ఆయన స్థూపానికి లాల్ సలాం నల్ల నరసింహులు అంటూ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు సిపిఐ మండల కార్యదర్శి జిడి ఎల్లయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ ,తెలంగాణ విముక్తి కోసం ఆయన జీవితాంతం తెలంగాణ రైతంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారు, కామ్రేడ్ నల్ల నరసింహులు, ఆయన ఆంధ్ర మహాసభలో అత్యంత కీలక పాత్ర వహించి వేలాది మంది యోధులతో నిజాం ప్రభుత్వాన్ని ప్రతిఘటిస్తూ వీరోచిత విముక్తి పోరాటంలో ఎన్నో త్యాగాలు చేసి ఎన్నోసార్లు పోలీసులకు పట్టుబడి చిత్రహింసలకు గురై కోర్టు కేసును ఎదుర్కొని మూడుసార్లు ఉరిశిక్షలు విధించబడి, కోర్టులో అత్యంత ధైర్యంగా తన వాదనాలను వినిపించి ,న్యాయస్థానాల చేతనే తెలంగాణ టైగర్ అని కీర్తించబడ్డ సామాన్యుడే ఆయన అసమాన్య వీర కిశోరం నల్ల నరసింహులు అని తెలిపారు, ఈ కార్యక్రమంలోని, కడవెండి గ్రామ కార్యదర్శి పెద్ది యాదగిరి గౌడ్, సీతారాంపురం గ్రామ కార్యదర్శి భాష్పాక సోమన్న, ఓడపల్లి అంజయ్య ,బెజగం ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసునూరి సుధాకర్, మార్చని శ్రీనివాస్, బిట్ల రామ సోకం, చేనేత కార్మిక సంఘం షఫీ, మాజీ వార్డు సభ్యులు ఎడ్ల సోమనారాయణ, షాడ మొగులయ్య, బాష్పాక మధు, గువ్వల సోమయ్య, తదితరులు, పాల్గొన్నారు

# ఘనంగా లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



కాజీపేట (నమస్తే హైదరాబాద్) :తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో కాజిపేట ఈ ఎల్ ఎస్ రైల్వే కాలనీ కూడలిలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి పూలమాలవేసి120 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు లాల్ బహుదూర్ శాస్త్రి దేశానికి చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమం లో తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ కన్వీనర్ : దేవులపల్లి రాఘువేందర్, చైర్మన్ : కోండ్ర నర్సింఘూరావు, రిటైర్డ్ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ సెక్రెటరీ : గుర్రపు సుధాకర్, ఎం.కె మూర్తి, ఎ శ్రీనివాస్,వి. నాగేష్, పై రవీందర్, వి. తిరుపతి, డి రవీందర్, పీ రమేష్, ఎప్నేజర్, జి రాజలింగం, టీ సారయ్య, బిశివ, కరుణాకరా చారీ, నాగపూరి రాజయ్య, డి వెంకట్, అమరనాథ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళతో సహ ముగ్గురు దోపిడి దొంగలు అరెస్ట్




హనుమకొండ, అక్టోబర్ 02 (నమస్తే హైదరాబాద్) దారుణంగా గాయపర్చి దోపిడి లకు పాల్పడుతున్న ఒక మహిళతో సహ ముగ్గురు నిందితులను హనుమకొండ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు . వీరి నుండి పోలీసులు తొమ్మది వందల నగదు, ఒక సెల్ ఫోన్ ను పోలీసులు స్వాధీనమం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో జన్ను రాజ్ కుమార్, కట్కురి యాకుబ్, కట్కురి రేణుకగా గుర్తించారు. ఈ అరెస్ట్ సంబంధించి హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ దేవన్నపేట ప్రాంతానికి చెందిన బాధితుడు గడిచిన సెప్టెంబర్ ముప్పై వ తారీకున మధ్యాహ్న సమయంలో దేవన్నపేట కు వెళ్లేందుకు కిరాయి ఆటో కోసం గోపాల్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద ఆగివుండగా నిందితులు ముగ్గురు ఒక్కసారిగా వెనుక నుండి వచ్చి బాధితుడుని తీవ్రంగా కొట్టి గుర్తు తెలియని ఆటోలో పోచమ్మ కుంట శ్మశాన వాటిక వద్దకు తీసుకపోయి అక్కడ బాధితుడుని నిందితులు మరో మారు తీవ్రంగా కొట్టి అతని వద్ద వున్న పదివేల రూపాయలు , ఒక సెల్ ఫోన్ ను దోచుకోవడంతోపాటు బాధితుడి గూగుల్ పే నుండి మరో వెయ్యి రూపాయల నిందితులు తమ ఖాతాలోకి డబ్బులను బదిలీ చేయించుకున్నారు. అనంతరం నిందితులు ముగ్గురు అక్కడి నుండి తప్పించుకునిపోయారని తెలిపారు. బాధితుడు హనుమకొండ కొండ పోలీసు స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు నిందితులను గుర్తించిన పోలీసులు బుధవారం ఉదయం హనుమకొండ బస్ స్టాండ్ లో అరెస్టు చేశారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన హనుమకొండ ఇన్స్ స్పెక్టర్ సతీష్ , ఎస్. ఐ సతీష్ , హెడ్ కానిస్టేబుల్ రాహూఫ్ , కానిస్టేబుల్ గౌస్ పాషా ను ఏసీపీ అభినందించారు.

# సంబరంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 2) నాగారం మండల పరిధిలోని అన్ని గ్రామాల లో బుధవారం సంబరంగా ఎంగిలిపువ్వ బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులు పసుపు కొమ్ములతో గౌరమ్మను చేసి భక్తి శ్రద్ధలతో నేటి నుండి తొమ్మిది రోజులు పూజలు నిర్వహిస్తారు. తంగేడు పువ్వులు గునుగు పువ్వులు రంగు రంగు పూలతో బతుకమ్మను పేర్చి ఆట,పాటలతో బతుకమ్మను సాగనంపారు.



# ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పక్కా సమాచారం సేకరించాలి..!

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే సర్వే బృందాలకు సమాచార సేకరణ పై దృశ్య మాధ్యమం ద్వారా అవగాహన..**

**పైలెట్ ప్రాజెక్టుగా కొనసాగనున్న సర్వే...**



హనుమకొండ, అక్టోబర్ 02 (నమస్తే హైదరాబాద్) ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పక్కా సమాచారం సేకరించాలని బల్దియా



కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రజలకు ఫ్యామిలీ డిజిటల్ హెల్త్ కార్డు లు అందజేయనున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా, గ్రామాలు పట్టణాలలో పైలెట్ ప్రాజెక్టుగా ఈ నెల 3వ తేదీ నుండి సర్వే నిర్వహించనున్నారని, ఇందుకోసం బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్లో అధికారులు, సర్వే బృందాలకు ఏర్పాటు చేసిన సమావేశానికి కమిషనర్ హాజరై సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్ సర్వే నిర్వహణ తీరును సిబ్బందికి దృశ్యమాధ్యమం ద్వారా వివరించారు.

అనంతరం కమీషనర్ మాట్లాడుతూ ఈనెల 3 నుండి 7 వరకు బల్దియా పరిధి హనుమకొండ లో 10, 48 వ డివిజన్ లలో వరంగల్ లో 12, 38 డివిజన్ లలో పైలెట్ ప్రతిపాదికన సర్వే నిర్వహించడం జరుగుతుందని ఇందుకోసం అధికారులు సిబ్బందినీ సమన్వయం చేస్తూ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఇరు జిల్లా లకు జీ డబ్ల్యూ ఎం సి కి చెందిన డిప్యూటీ కమిషనర్ లు సంబంధిత హన్మకొండ, వరంగల్ ఆర్ డి ఓ లు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తూ పర్యవేక్షిస్తారని, ప్రతి బృందానికి సుపరిండెంట్ / సీనియర్ అసిస్టెంట్ స్థాయి అధికారి టీం లీడర్ గా వ్యవహరిస్తారని, ఇందులో వార్డు అధికారి, బిల్ కలెక్టర్, ఆర్పీలు, సభ్యులుగా ఉంటారని వీరిని ఆర్.ఓ/ సూపర్వైజర్ లు పర్యవేక్షిస్తారని అన్నారు. ప్రతిరోజు 50 కుటుంబాల సమగ్ర సమాచారాన్ని ఆయా బృందాలు సేకరిస్తాయని ఇందుకోసం సంబంధిత డివిజన్ ప్రజలు సహకరించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలకు ఈ డిజిటల్ కార్డుకు ఎలాంటి సంబంధం లేదని, రాష్ట్ర ప్రభుత్వం అందించే యూనిక్ ఐ డి అని అన్నారు. ఫ్యామిలి డిజిటల్ కార్డు ప్రతి కుటుంబానికి వచ్చేలా ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబం వివరాలు వాస్తవ సమగ్ర సమాచారాన్ని సేకరించి నమోదు చేయాలని, గతం లో ఇంటి యజమాని (పురుషుడు) ప్రామాణికంగా తీసుకొని సర్వేలు నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళను యజమానిగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సదరు కుటుంబానికి చెందిన వ్యక్తుల అభిప్రాయం మేరకు మాత్రమే మహిళను యజమానిగా తీసుకొని సమాచారం నమోదు చేయాలని, కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్, ఐటి మేనేజర్ రమేష్, ఆర్ ఓ లు యూసుఫోద్దీన్ శ్రీనివాస్ శహజాది బేగం ఆర్ ఐ లు వార్డు ఆఫీసర్లు బిల్ కలెక్టర్లు ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ అడుగుజాడల్లో నడుద్దాం : ఎమ్మెల్యే అరికపూడి గాంధీ

నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : జాతిపిత మహాత్మ గాంధీ అడుగుజాడల్లో నడవటమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు.బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా మియాపూర్ లోని మక్తా మహబూబ్ పేటలో మహాత్మా గాంధీ విగ్రహానికి డీసీ మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ పుట్టిన దేశంలో పుట్టడం మనందరం చేసుకున్న పుణ్యఫలితం. అహింసా సత్యాగ్రహం అన్న రెండు గొప్ప ఆయుధాలు ప్రపంచానికి పరిచయం చేసిన మహానుభావులు జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు..గాంధీజీ నాయకత్వంలో భారతీయులు స్వాతంత్రం పొందారు. ఉద్యమ కార్యాచరణ ప్రతీ భారతీయుడికి స్ఫూర్తిదాయకం. గాంధీ జయంతిని పురస్కరించుకుని. ఆయన ప్రవచించిన కొన్ని నినాదాలను,




సిద్ధాంతాలను మరోసారి గుర్తు చేసుకోవాలి తెలియజేశారు గాంధీజీ చూపిన అహింసామార్గంలో అంతా నడవాలని అన్నారు. మహాత్మ గాంధీ అడుగుజాడల్లో నడవటమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.అనంతరం పారిశుద్ధ్య కార్మికులను శాలవతో సత్కరించి, పూల మొక్కలు అందచేసి , మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్, ఏఏంఒహెచ్ రవి కుమార్ , ఎస్ ఆర్ పి లు కనకరాజు, మహేష్ ,నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతల నిర్వహణపై డిసెంబర్ 31 వరకు స్పెషల్ డ్రైవ్ : ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీగా మార్చడమే లక్ష్యంగా అక్టోబర్ 2 నుంచి 90 రోజుల స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు.సీవరేజ్ పైప్ లైన్ల వ్యర్థాల తొలగింపు , ఇంటింటా ఇంకుడు గుంత నిర్మాణం పనులను 90 రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని జేపీ నగర్ కాలనీలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్ , రాగం నాగేందర్ యాదవ్, జలమండలి జీఎం బ్రిజేష్ కుమార్, జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఇంకుడు గుంతల నిర్వహణపై డిసెంబర్ 31 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నామని, వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే సీవరేజ్ సమస్యలపై.. నిత్యం పొంగే మ్యాన్ హోళ్లు గుర్తించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని, మురుగు నీటిని ఎస్టీపీల ద్వారా శుభ్రం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ల సామర్థ్యం పెంపునకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా కాలం చెల్లిన పైప్ లైన్ల మార్పునకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. ఇక క్షేత్రస్థాయి పనులపై జీపీఎస్ ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షణ చేయనున్నామని, సీవరేజ్ సమస్య 3 నెలల్లో 30 శాతానికి తగ్గించాలదే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం వెంకటేశ్వర్లు ,మేనేజర్లు సుబ్రమణ్యం, పూర్ణేశ్వరి, సునీత నాయకులు ,కార్యకర్తలు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీవరేజ్ సమస్యలను శాశ్వత పరిష్కారం : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్ ) సీవరేజ్ పైపులైన్ల వ్యర్థాల తొలగింపు, ఇంకుడు గుంతల నిర్వహణపై 90 రోజుల ప్రత్యేక డ్రైవ్ ను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి ప్రారంభించారు. అక్టోబర్ 2 నుంచి డిసెంబర్ 31 వరకు సీవరేజ్ పైపులైన్ల వ్యర్ధాల తొలగింపు మరియు ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టడమే లక్ష్యంగా జలమండలి నిర్వహించనున్న 90 రోజుల స్పెషల్ డ్రైవ్ ను బుధవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రామ్ గుడా లో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా గ ఆయన మాట్లాడుతూ ఈ స్పెషల్ డ్రైవ్ ను నేటి నుంచి డిసెంబర్ 31 వరకు నిర్వహించనున్నారని తెలిపారు.ఈ స్పెషల్ డ్రైవ్ లో భూగర్భ డ్రైనేజీ పైపులైన్ల స్థితి, సామర్థ్యం పరిశీలిన, అవసరమైతే వాటి సామర్థ్యం పెంచడం, కాలం చెల్లిన పైపు లైన్ల మార్పు,నిత్యం పొంగే మ్యాన్ హెూళ్లను గుర్తించి, ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం లాంటివి చేస్తారని చెప్పారు. ఎయిర్ టెక్ మిషన్లతో ప్రత్యేక సీవరేజ్ బృందాలు రోజూ రంగంలోకి దిగి క్షేత్ర స్థాయిలో పనిచేస్తాయని వెల్లడించారు.మొదటి మూడు నెలల్లో సీవరేజీ ఓవర్ ఫ్లో ను 30 శాతానికి తగ్గించేందుకు కార్యచరణ అమలుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. సేవరేజ్ ఓవర్ ఫ్లో, ఇంకుడు గుంతల నిర్మాణంపై స్పెషల్ ఫోకస్ పెడతామని స్పష్టం చేశారు. వర్షం నీరు వృథాగా పోతున్నాయి వాటిని భూగర్భ జలాలు గా మార్చు కోవాలని ఉద్దేశ్యానికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. వర్షం నీరు బయటికి పోకుండా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని, అపార్ట్మెంట్స్,కాలనీలు అందరూ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జలమండలి మేనేజర్ నరేందర్ రెడ్డి,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్, సీనియర్ నాయకులు మీన్ లాల్ సింగ్, కైలాష్ సింగ్, ప్రకాశ్ ,బాబ్లు సింగ్,శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లోకేందర్ రెడ్డి,చంద్ర శేఖర్, లడ్డు, తదితరులు పాల్గొన్నారు.

# - పీర్జాదిగూడలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు...






మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం యువ చైతన్య ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరం ప్రారంభించారు.ఈ సందర్భంగా జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ....భారత స్వాతంత్ర్య ఉద్యమానికి మహాత్మాగాంధీ చేసిన అసమానమైన కృషిని స్మరించుకుంటూ మహాత్ముడు నమ్మిన సత్యం, అహింస మార్గంలో మనందరం నడుచుకోవాలని,హొ ప్రతి ఒక్కరు తమ జీవిత విలువలను తమను తాము పునఃసమీక్షించుకోని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్, నిర్మల,ఆంజనేయులు, యాసరం శ్రీనివాస్, బాలరాజు, గడీల జగన్ రెడ్డి, చిర్ర సంతోష్,శంకర్రావు, శ్యామల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



బోడుప్పల్ ( నమస్తే హైదరాబాద్ ) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మగాంధి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు అనంతరం బాపూజీ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ వారితో పాటు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయిర్ అజయ్ యాదవ్ , డిప్యూటీ మేయర్ స్రవంతి కిషోర్ గౌడ్ , మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి , కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు మరియు సీనియర్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నాగారం పోలీస్ స్టేషన్ లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 2) మండల పరిధిలో ని పోలీస్ స్టేషన్లో బుధవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రఘువీర్ రెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ అహింస వాది అని కొనియాడారు. యువత ఆయనని ఆదర్శంగా తీసుకుని అహింసా మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఐలయ్య ఏఎస్ఐ వెంకట్ రాములు స్టేషన్ రైటర్ శేఖర్ కానిస్టేబుల్స్ ఎల్లయ్య నారాయణరెడ్డి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు..

## మాజీ జెడ్పిటిసి పల్లా భార్గవి సుందర్ రాంరెడ్డి.



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి పల్ల భార్గవి సుందర్ రాంరెడ్డి బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలకు శుభాకాంక్షలు తెలియజేశారు, సందర్భంగా మండల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి పల్ల భార్గవి సుందర్ రాంరెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ అస్తిత్వానికి సాంస్కృతిక జీవనానికి ప్రతీక, బతుకమ్మ పండగ అని రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు, పకృతిని పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ ప్రపంచ సంస్కృతి సాంప్రదాయాల్లోనే ప్రత్యేకతను చాటుకుందన్నారు, తరతరాలుగా మహిళ సామూహిక శక్తికి ఐక్యతకు దర్పణమైన బతుకమ్మ పండుగ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాంస్కృతిక ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజల ఆస్తిత్వ ఆకాంక్షలకు వేదికగా నిలిచిందని తెలిపారు, ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే 9 రోజుల బతుకమ్మ సందర్భంగా పల్లెలు పట్టణాలు భేదం లేకుండా మహిళలతో పిల్ల పాపలతో ప్రత్యేక సందడి నెలకొంటుందని పల్లభార్గవి తెలిపారు, బతుకమ్మ పండుగ విశిష్టతను ప్రశస్త్యాన్ని గుర్తించిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మను రాష్ట్ర పండుగగా ప్రకటించిందని తెలిపారు, బతుకమ్మ పండుగ మహిళల ప్రత్యేక పండుగగా గుర్తించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని తెలిపారు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను ఆటపాటలతో ఆనంద ఉత్సవాల నడుమ తెలంగాణ ఆడబిడ్డలను తెలిపారు, రాష్ట్ర ప్రజల జీవితాల్లో ప్రకృతి మాత బతుకమ్మ వెలుగులు నింపాలని ప్రార్థించారు.

# ఘనంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీజీ 155 వ జయంతి వేడుకలు



ఘట్కేసర్ అక్టోబర్ 2 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా ఘట్కేసర్, గాంధీ బాపూజీ 155వ జయంతి సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ ఆవరణలో ఉన్న బాపూజీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ఘట్కేసర్ మండల అధ్యక్షుడు పసుపునూరు చంద్రశేఖర్ గుప్త ఆధ్వర్యంలో పాలాభిషేకం, పుష్పాభిషేకం చేయడం జరిగింది.వారు మాట్లాడుతూ గాంధీజీ నడిచిన అడుగుజాడల్లో మనం కూడా నడుస్తూ యువతను గాంధీయ మార్గంలో నడిపించేలా మన అందరి భుజస్కందాలపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బచ్చు నగేష్ కుమార్ గుప్తా,తక్షణ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బచ్చు ప్రమోద్ గుప్తా, మేడ్చల్ జిల్లా నూతన అధ్యక్షురాలు న్యాయవాది బచ్చు మమత, ప్రధాన కార్యదర్శి బచ్చు సరిత విజయ్, కోశాధికారి పోలా చందన, మండల ప్రధాన కార్యదర్శి తేలుకుంట శ్రీధర్, కోశాధికారి విశ్వనాథ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రవ్వ శరత్, మహిళ మండల విభాగ్ కోశాధికారి రవ్వ నవనీత , మాజీ ఆర్యవైశ్య ప్రముఖులు, సహకార బ్యాంక్ చైర్మన్ సింగిరెడ్డి రామిరెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా పూలమాల వేసిన ముల్లి పావని జంగయ్య



ఘట్కేసర్ అక్టోబర్ 2 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపాలిటీ ఆవరణలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కొబ్బరికాయలు కొట్టి పూలమాలలు వేయడం జరిగింది. స్వచ్ఛత హిసేవ 2024 లో భాగంగా తమ యొక్క విధులలో ఉత్తమంగా నిర్వర్తించిన శానిటేషన్ సిబ్బందికి ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి ముల్లి పావని జంగయ్య యాదవ్ మరియు ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ ప్రశంసా పత్రం ను అందజేశారు. అనంతరం సుశాంత్ నగర్ లో స్వచ్ఛత ఈ సేవ 2024 లో భాగంగా ఏక్ పెడ్ మాకే నామ్ అనే నినాదంతో చైర్పర్సన్, కమిషనర్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది మరియు స్థానిక వార్డు ప్రజలు పాల్గొనీ మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ సాబేర్ ఆలీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, 1 వ వార్డు కౌన్సిలర్ వెంకట్ రెడ్డి, 2వ వార్డు కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి, 4 వ వార్డ్ కౌన్సిలర్ ఆంజనేయులు గౌడ్, 11వ వార్డు కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్ , 17 వార్డు కౌన్సిలర్ బేతాళ నర్సింగ్ రావు, మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ వెంకటరెడ్డి, స్థానిక ప్రజలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..! నివాళులు అర్పించిన కొండల్ రెడ్డి



పోచారం అక్టోబర్ 2 (నమస్తే హైదరబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, అనంతరం మున్సిపల్ సిబ్బందికి ఆప్రాన్ లు, గ్లౌజులు, అందించారు, స్వచ్ఛతాహి సేవ 2024-25 కు గను ఉత్తమ ప్రతిభ కనబరిచిన మున్సిపల్ కార్మికులకు ప్రశంసా పత్రాలను అందించారు. మూడవ వార్డులోని ఎల్ఐజి కాలనీలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ నడిచిన అహింసా మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని, ప్రతి గ్రామం స్వచ్ఛతగా చేసుకోవాలని వారు చెప్పిన మాటలను ప్రతి ఒక్కరు ఆచరించాలని, గాంధీ కి ఘన నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కమీషనర్ వీరా రెడ్డి, కౌన్సిలర్లు గోంగాళ్ళ మహేష్, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, అకిటి శైలజ, మెట్టు బల్ రెడ్డి, బాలాగోని వెంకటేష్ గౌడ్, మోటుపల్లి పోచమ్మ, సుర్వీ రవీందర్ గౌడ్,సుర్వీ సుద లక్ష్మి కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ ఆలి,నాయకులు సామల బుచ్చిరెడ్డి ,నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, అబ్బా వతినీ నరసింహ,అకిటి బల్ రెడ్డి, మేనేజర్ అంజన్ రెడ్డి,శానిటరీ ఇన్స్పెక్టర్ వాణి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఊరురా ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 02: తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామం తో పాటు వివిధ గ్రామాలలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు.ప్రకృతిని, పువ్వులను దేవతలుగా కొలుస్తూ తొమ్మిది రోజులపాటు కొనసాగే బతుకమ్మ సంబరాలు మొదలయ్యాయి. తెలంగాణలో మహిళలకు మహా ఇష్టమైన పండుగ బతుకమ్మ వేడుక. ఆదిపరాశక్తిని అరవిరిసిన సుమాల్లో దర్శిసన్తూ, పాటలతో ప్రస్తుతిసన్తూ పరవశించిపోతారు. 9 రోజుల ఈ వేడుకలో తంగేడు, జిల్లేడు, గునుగు, బంతి, చేమంతి ఇలా ఎన్నెన్నో కుసుమాలు ఈ పండుగ కోసమే పూశాయా అనిపిస్తాయి. బతుకమ్మ పండుగను ఆధ్యాత్మిక సాధకులు సామూహిక 'శక్తి ఉ పాసన'గా, ఆత్మచైతన్యానికి మేల్కొలుపుగా భావిస్తారు. బతికించే అమ్మ' అనే ఆరాధనా భావంతో అమ్మవారికి నీరాజనాలు అర్పించటం బతుకమ్మ పండుగలో అంతరార్థం. ఆరోగ్యకర జీవనం, ఆధ్యాత్మిక ఉన్నతి కోసం అమ్మను వేడుకోవటం ఆనవాయితీ. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకలలో ఆయా గ్రామాల మహిళలు, రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు



నాగారం నమస్తే హైదరాబాద్: (అక్టోబర్ 2) మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ%శీ%లో అదేవిధంగా మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో బుధవారం ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీలలో గ్రామ సభ నిర్వహించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యొక్క విధివిధానాలు,చట్టం – ఉద్దేశాలు 2025 – 26 అకాడమిక్ సంవత్సరానికి లేబర్ బడ్జెట్ తయారీ,పనుల గుర్తింపు కొరకు ప్రణాళికల తేదీలు, గ్రామానికి సంబంధించిన ప్రగతి నివేదిక,గత సంవత్సరం మరియు ఇప్పటివరకు ఖర్చు చేసిన వివరాలు,266రకాల అనుమతించబడిన పనుల జాబితా, జాబ్ కార్డ్ లేని వారికి జాబ్ కార్డు ఇప్పించుట, తదితర విషయాల గురించి చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధార శ్రీనివాస్, ఏపీఓ రవి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు,పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడి కార్యకర్తలు,ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 13వ వార్డులో బతుకమ్మ వేడుకలు



ఘట్కేసర్ అక్టోబర్ 2 (నమస్తే హైదరబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో మహిళలు అందరు కలిసి కమిటీ హాల్ వద్ద బతుకమ్మ వేడుకలు ఘనంగా చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..